క్లుప్తంగా

కొత్తకోటలో భారీ అన్నసమారాధన



అన్నసమారాధనలో పాల్గొన్న ప్రజలు

రావికమతం: కొత్తకోట వినాయక ఆలయం వద్ద శుక్రవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఇక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. నాటి నుంచి హోమాలు, వివిధ ప్రత్యేక పూజాధికాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం అన్నసమారాధన నిర్వహించగా వేలాది మంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జైతవరంలో..

మాడుగుల రూరల్: చీడికాడ మండలం జైతవరంలో వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా శుక్రవారం అన్నసమారాధన నిర్వహించారు. స్థానిక రామాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన దాతలు

రావికమతం: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) అర్హత పరీక్షకు సాధన చేస్తున్న టి.అర్జాపురం హైస్కూల్‌కు చెందిన 25 మంది విద్యార్థులకు క్లస్టర్ సీఆర్ ఎంటీ గుంటూరు రామారావు, ఉపాధ్యాయుడు స్వామి స్టడీ మెటీరియల్ శుక్రవారం పంపిణీ చేశారు. వీటిని హెచ్ఎం కె.ఆర్.ఎస్ నాయుడు అందజేశారు. విద్యార్థులకు తరచూ పుస్తకాలను, స్టడీ మెటీరియల్ అందించడమేగాక పదేళ్లుగా పోటీ పరీక్షలకు వెళ్లే వారికి ఉచితంగా కోచింగ్ ఇస్తున్న రామారావును హెచ్ఎం, సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన



కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ సంజీవిరావు

మాడుగుల రూరల్: ఎం. కోడూరులో కల్యాణ మండప నిర్మాణానికి సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు శుక్రవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య మంజూరు చేసిన రూ.36 లక్షలతో కల్యాణ మండపం నిర్మించనున్నామన్నారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సౌజన్యంతో కల్యాణ మండపం కల నెరవేరుతుందన్నారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేశ్, ఉప సర్పంచ్ గెంజి రాజేశ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు, నాయకులు సిహెచ్.వి. నారాయణమూర్తి, గోకాడ లక్ష్మీరావు, కలిమి గోపి, పడాల అప్పలనర్సయ్య పాల్గొన్నారు.

ఆదాయాన్నిచ్చే పంటలు సాగు చేయాలి



విత్తనాలు వేయిస్తున్న ప్రకృతి సేద్య సిబ్బంది

మాకవరపాలెం: నిరంతరం ఆదాయాన్నిచ్చే పంటలను సాగు చేయాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించారు. నిత్యం ఆదాయం సమకూర్చే దుంప, మొక్కజొన్న, జొన్న, ఆకుకూరలు, కూరగాయలు, తదితర పంటలపై శుక్రవారం బూరుగుపాలెంలో ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతుకు ఉన్న 20 సెంట్ల భూమిలో విత్తనాలు వేయించారు. నెలకు రూ.15 నుంచి రూ.20 వేల ఆదాయం పొందొచ్చని, దానికనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ప్రకృతి సేద్య సిబ్బంది రామకృష్ణ, మోదినాయుడు, ఈశ్వరి, నాగకాంతం పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే లక్ష్యం

- జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో డిప్యూటీ సీఎం బూడి, విప్ ధర్మశ్రీ



మాడుగుల: వీరవిల్లిలో ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది



మాడుగుల: వీరవిల్లిలో వైద్య పరీక్షలుపై ఆరా తీస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



చోడవరం: జుత్తాడలో వైద్య సేవల గురించి ఆరా తీస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

మాడుగుల/మాడుగుల రూరల్/దేవరాపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఇతర వైద్య శిబిరాలు కంటే ఎంతో ప్రత్యేకమైనవని, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారంతో ప్రతి రోగికి ఒక హెల్త్ ప్రొఫైల్ రూపొందిస్తున్నారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. చీడికాడ మండలం శిరిజాం, మాడుగుల మండలం వీరవిల్లి, దేవరాపల్లి మండలం పెదనందిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించారు. శుక్రవారం వీటిని ఆయన సందర్శించారు. మందులు, రక్త పరీక్షలు, టోకెన్ జారీ కౌంటర్లతోపాటు వైద్య నిపుణుల కేంద్రాలను పరిశీలించి అక్కడ అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. రోగులతో ఆప్యాయంగా మెలగాలని సూచించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను సందర్శించారు. శిరిజాం శిబిరంలో 405 మంది రోగులను వైద్యులు శ్రీనివాసరావు, తనూశ్రీ, ఉమామహేశ్వరావు పరీక్షించారు. ఎంపీపీ కురచా జయమ్మా, జెడ్పీటీసీ సభ్యురాలు లాలం శారద జానకీరామ్, పార్టీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ సూర్యనారాయణ, ఎంపీడీవో జయప్రకాష్‌రావు, ఐసీడీఎస్ సీడీపీవో శ్రీదేవి, సర్పంచ్ కన్నూరు సత్యవతి, ఎంపీటీసీ దేవి, మాజీ సర్పంచ్ కన్నూరు చెల్లంనాయుడు, పార్టీ నాయకులు సుంకర శ్రీనివాసరావు, నందరావు రమణబాబు, అప్పలరాజుపురం సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి పద్మావతి పాల్గొన్నారు.

వీరవిల్లి శిబిరంలో 350 మందిని వైద్యాధికారులు రేవతి, మౌనిక, నాగదివ్య, ప్రసాద్‌పాత్రుడు, లీలాప్రసాద్ పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఎంపీపీ వేమవరపు రామధర్మ, వైస్ ఎంపీపీలు తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, కొత్తపల్లి శ్రీనివాస్, సర్పంచ్ ఎలగాడ కామలక్ష్మి, ఓఎస్‌డీ ఎం. పోలినాయుడు, ఎంపీడీవో మీనాకుమారి, తహసీల్దారు పీవీరత్నం, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కోరుకొండ చెల్లంనాయుడు, దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రి సత్యం, నారాయణరావు, దాడి రాజేశ్వరరావు, ఉప సర్పంచ్ గుణమ్మ, ఎం. కోడూరు పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేష్, నాయకులు పడాల అప్పలనాయుడు, ఎలగాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

పెదనందిపల్లి శిబిరంలో ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు జాన్, గైనికాలజిస్టు కల్యాణి, జనరల్ వైద్యులు ఎస్. లలిత, ఈ. పూజ్యమేఘన 373 మందికి వైద్య సేవలు, 301 మందికి ల్యాబ్ టెస్టులు చేశారు. జెడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ సోమిరెడ్డి సన్నిబాబు, ఎంపీటీసీ రొంగలి నారాయణమ్మ పాల్గొన్నారు.

చోడవరం: ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. జుత్తాడలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 350 మంది రోగులను వైద్యులు పరీక్షించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రజారోగ్యాన్ని పూర్తిగా రక్షించాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలన్న ఆశయంతో పని చేస్తున్నారన్నారు. విద్య, వైద్యం అభివృద్ధిలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ డాక్టర్ విభాగం జిల్లా అధ్యక్షుడు బండారు సత్యనారాయణ పర్యవేక్షించారు. పార్టీ సీనియర్ నాయకుడు చొక్కాకుల వెంకట్రావు, ఎంపీపీ గాడి కాసు, ఎంపీడీవో శ్యామ్ సుందర్, తహసీల్దార్ తిరుమలబాబు, సర్పంచ్ ప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు త్రినాథ్, మండలాధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు పాల్గొన్నారు.

రావికమతం: గర్నికంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 368 మంది రోగులను జనరల్ సర్జన్ అశోక్‌కుమార్, గైనకాలజిస్ట్ పి.మమత, ఊపిరితిత్తి వ్యాధి నిపుణులు సిహెచ్ శ్రీరజని, ఆప్తాల్మిక్ స్పెషలిస్ట్ ఆర్.సురేష్, రావికమతం, కొత్తకోట పీహెచ్‌సీ వైద్యాధికారులు దుర్గాప్రసాద్, విజయ్‌కుమార్ పరీక్షించారు. తొలుత వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, కన్వీనర్లు చొరవ చూపి వృద్ధ రోగులను శిబిరాలకు వద్దకు తీసుకెళ్లారు. పౌష్టికాహార ఉత్పత్తులను ప్రదర్శించి సూపర్‌వైజర్ సరోజిని పలువురికి అవగాహన కల్పించారు. మండల ప్రత్యేకాధికారి కిరణ్, తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీవో వెంకన్నబాబు, సర్పంచ్ కేశంశెట్టి రాము నూకరాజు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: పేదోడు పూర్తి ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని జెడ్పీటీసీల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దొండా రాంబాబు తెలిపారు. శుక్రవారం రాజాంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. 30 మంది వైద్య సిబ్బందితో పైగా ఖర్చు లేకుండా పేదలకు వైద్య సేవలు, మందులు అందిస్తున్నామన్నారు. వైద్యులు సంధ్యారాణి, శృతి, గాయిత్రి, వెంకటకృష్ణ 456 మంది రోగులను పరీక్షించారు. వీరిలో 122 మందిని మెరుగైన వైద్య సేవలకు, శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు మరిసా నాని, ఎంపీటీసీ మరిసా నాగమణి, మల్లాం సర్పంచ్ బర్ల శివ, తురకలపూడి కోఆపరేటివ్ అధ్యక్షుడు భూషణం, రైతు సంఘం నాయకులు కర్రి నాయుడుబాబు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సువర్ణరాజు పాల్గొన్నారు.

నాతవరం: మన్యపురట్లలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీడీవో హనుమంతరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ శిబిరంలో 361 మంది రోగులను వైద్యాధికారులు ప్రసన్న, పద్మప్రియ పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంఈవో కామిరెడ్డి వరహాలబాబు, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ చినబాబు, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ముత్తా శివాజీ, పంచాయతీ కార్యదర్శి సింహాద్రినాయుడు పాల్గొన్నారు.

కె.కోటపాడు: రొంగలినాయుడుపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి గ్రామంతోపాటు పైడంపేట వాసులు 239 మంది హాజరయ్యారు. వీరికి ఆర్థో, కంటి వైద్యులు, జనరల్ ఫిజీషియన్ వైదేహి, మాధవి, సాయిరాం, సాయికిరణ్, చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి నిర్మల వైద్య సేవలందించారు. ఎంఈవో డీవీడీ ప్రసాద్, ఈవోపీఆర్డీ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ డి.రమేష్, సర్పంచ్ పైల పైడితల్లమ్మ, పంచాయతీ కార్యదర్శి భీమరాజు, ఎంపీటీసీ గొర్రుపోటు రామలక్ష్మి పాల్గొన్నారు.

గొలుగొండ: చీడిగుమ్మలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు శ్యామ్, మధుసూదనరావు 318 రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమం వల్ల ప్రతి ఒక్కరికీ నూరుశాతం వైద్య సేవలు అందిస్తున్నట్టు జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు తెలిపారు. ఎంపీడీవో డేవిడ్‌రాజు, సిహెచ్‌వో ప్రసాద్ పాల్గొన్నారు.



గొలుగొండ: వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది



రావికమతం: గర్భిణికి పోషకాహార ఉత్పత్తులు గురించి వివరిస్తున్న సూపర్‌వైజర్ సరోజిని దేవి



బుచ్చెయ్యపేట: రాజాంలో వృద్ధుడికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యాధికారి సంధ్యారాణి



కె.కోటపాడు: రొంగలినాయుడుపాలెంలో ఐసీడీఎస్ పౌష్టికాహార ప్రదర్శన

జగన్ ఏపీకి ఎంతో అవసరం

- గత పాలనకు.. ప్రస్తుత పాలనకు తేడాపై ప్రజల్లోకి వెళ్లండి
- ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్



హాజరైన గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు

నర్సీపట్నం: కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనే మరోసారి ఏపీకి సీఎం కావడం ఎంతో అవసరమని ప్రజలకు వివరించాలని, ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. గత పాలనకు.. ప్రస్తుత పాలనకు తేడాను తెలియజేయాలన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నర్సీపట్నం మున్సిపాలిటీ, రూరల్ మండలం గృహసారథులు, కన్వీనర్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీకి జగనే సీఎం ఎందుకు కావాలి.. అనే అంశంపై ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, వీటి వల్ల చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లాలని, పార్టీ టౌన్, మండల అధ్యక్షులు ముందుండి కార్యక్రమాన్ని నడిపించాలన్నారు. పాదయాత్రలో జగనన్న ఇచ్చిన హామీలను 95 శాతం అమలు చేసిన విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. వలంటీరు, సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన వచ్చిందన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కొనసాగుతోందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, పార్టీ మండలాధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ, మండల, మున్సిపల్ సచివాలయ కన్వీనర్లు శానాపతి వెంకటరత్నం, తమరాన శ్రీను, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఉన్నీషాబేగం, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, బేతిరెడ్డి రత్నం, దాడి రత్నం, కోఆప్షన్ సభ్యురాలు షేక్ రోజా, వివిధ దేవాలయాల చైర్మన్లు సిహెచ్.సత్యనారాయణ, డి.అరుణ, యూత్ నాయకులు ధనిమిరెడ్డి ప్రసాద్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు లోకవరపు శారద, కణితి అన్నపూర్ణ, కొణతాల వరలక్ష్మి, ఎస్సీ సెల్ నాయకుడు అరుగుల్ల రాజుబాబు పాల్గొన్నారు.

రేపు జిల్లా స్థాయి ఎడ్ల బళ్ల పరుగు పోటీలు

మాడుగుల రూరల్: వరసిద్ధి వినాయక ఉత్సవాలులో భాగంగా చీడికాడ మండలం దిబ్బపాలెంలో ఈ నెల 8న జిల్లా స్థాయి ఎడ్ల బళ్ల పరుగు పోటీలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు మధ్యాహ్నం 3 గంటల నుంచి నిర్వహిస్తారని, ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ బహుమతులుగా రూ.8 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు, రూ.2 వేల చొప్పున అందజేస్తామన్నారు. అదే రోజు సాయంత్రం వినాయక నిమజ్జనం చేస్తామన్నారు. దీనికి సంబంధించిన గోడ పత్రికను శుక్రవారం మధ్యాహ్నం శిరిజాంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు విడుదల చేశారు.

4 బీఎస్ఎన్ఎల్ టవర్ల మంజూరు



వల్సంపేటలో స్థలాన్ని పరిశీలిస్తున్నప్రజాప్రతినిధులు, అధికారులు

నాతవరం: మండలంలో నాలుగు బీఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటుకు స్థలాలు కేటాయించామని తహసీల్దార్ శ్రీనివాస్‌నాయుడు తెలిపారు. సర్పంచ్ ఇట్టంశెట్టి శ్యామల ఆధ్వర్యంలో వల్సంపేటలో టవరు ఏర్పాటుకు ఐదు సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని బీఎస్ఎన్ఎల్ అధికారులకు శుక్రవారం అప్పగించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ వల్సంపేట, కురువాడ, చమ్మచింత, కొత్త ఎల్లవరం గ్రామాల్లో త్వరలో టవర్ల ఏర్పాటు పనులు ప్రారంభిస్తారన్నారు. ఇటీవల మండల పర్యటనకు విచ్చేసిన కలెక్టరు రవి పట్టాన్‌శెట్టి దృష్టికి సెల్ సిగ్నల్స్ రాక సంక్షేమ పథకాలు అందించడంలో ఇబ్బందులు పడుతున్నట్టు వలంటీర్లు వాపోయారు. ఈ నేపథ్యంలో వీటిని మంజూరు చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఇట్టంశెట్టి శ్రీను, సామాజిక కార్యకర్త ప్రగడ కృష్ణ, వీఆర్వో బాబ్జి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం



ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వపు కార్యదర్శి వెంకటపతిరాజు

రోలుగుంట: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటంతో తమ యూనియన్ పని చేస్తుందని ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి వెంకటపతిరాజు అన్నారు. మండల నాయకత్వంతో కలసి జెడ్పీ, ఎంపీపీ పాఠశాలలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఆసక్తి ఉన్న వారితో సభ్యత్వాలు నమోదు చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాయకులు బోనెల రాము, ఆర్.వి.ఎస్.ఆర్. శర్మ, రమణ, అశోక్‌సామ్రాట్ పాల్గొన్నారు.

రూ.3 కోట్ల వాణిజ్య రుణాలు అందిస్తాం

- చోడవరం పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి దన్నిన వెంకటరావు



బీమా సాయం అందిస్తున్న సొసైటీ చైర్మన్ పర్సన్ ఇన్‌చార్జి వెంకటరావు

చోడవరం రూరల్: చోడవరం పీఏసీఎస్‌లో ఆర్థిక సంవత్సరంలో మూడు కోట్ల రూపాయల మేరకు వాణిజ్య రుణాలు అందించనున్నట్టు సంఘ పర్సన్ ఇన్చార్జీ దన్నిన వెంకటరావు వెల్లడించారు. 11 మంది సంఘ సభ్యులు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం ఆయన బీమా సాయం అందజేశారు. సంఘ సభ్యుడు పాము శ్రీనివాసరావు ప్రమాదవశాత్తు మృది చెందడంతో వారి కుటుంబానికి రూ.లక్ష, సాధారణ మృతులకు సంబంధించి మరో పది కుటుంబాలకు రూ.15 వేలు చొప్పున మొత్తం రూ.1.50 లక్షల బీమా సాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.5.5 కోట్ల వ్యవసాయ రుణాలు, రూ.1.6 కోట్ల బంగారు ఆభరణాల తాకట్టు రుణాలు, ఎకరాకు రూ.5 లక్షల మేరకు వాణిజ్య రుణంగా రూ.1.2 కోట్ల రుణాలు సభ్యులకు అందజేశామన్నారు. 20 సెంట్ల నుంచి ఐదెకరాల వరకు ఎకరాకు రూ. 5 లక్షల వాణిజ్య రుణాలు అందజేస్తామన్నారు. సభ్యులకు షేరు ధనంపై డివిడెండ్ రూపేనా రూ.4.5లక్షలు పంపిణీ చేశామన్నారు. ధాన్యం కొనుగోలు వంటి సేవా కార్యక్రమాన్ని సైతం సొసైటీ నాలుగేళ్ల నుంచి చేపడుతుందని చెప్పారు. పాలకవర్గ సభ్యులు గూనూరు రామకృష్ణ, గుమ్మిడి శ్రీనివాసరావు, చోడవరం డీసీఎంఎస్ బ్రాంచి మేనేజర్ కె.శ్రావణ్‌కుమార్, సొసైటీ సీఈవో జి.సింహాచలం పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న రామారావు

మాకవరపాలెం: సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని చీఫ్ ప్లానింగ్ అధికారి రామారావు తెలిపారు. లచ్చన్నపాలెం సచివాలయంలో శుక్రవారం సచివాలయ, వైద్య, అంగన్‌వాడీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి రక్తహీనతపై వివరాలు సేకరించారు. విద్యార్థుల్లో రక్తహీనత నివారణకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుందని, దానికనుగుణంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

పెదనందిపల్లిలో అభివృద్ధి పనుల పరిశీలన



మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: పెదనందిపల్లిలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పలు అభివృద్ధి పనులను శుక్రవారం పరిశీలించారు. ఇక్కడ జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌లో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయన గ్రామంలో సుడిగాలి పర్యటన చేశారు. స్థానిక హైస్కూల్ నుంచి బొడ్డువారి కల్లాల వద్ద కల్వర్టు వరకు రూ. 20 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు పరిశీలించారు. బొడ్డువారి కల్వర్టు నుంచి కాలువకు పక్క నుంచి సత్యనారాయణ స్వామి గుడి వైపు తారురోడ్డు వరకు నూతన రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. జల జీవన్ మిషన్‌లో భాగంగా రూ.1.05 కోట్లతో నిర్మిస్తున్న 60 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ పనులను పర్యవేక్షించారు. సర్పంచ్ సోమిరెడ్డి సన్నిబాబు, ఎంపీటీసీ రొంగలి నారాయణమ్మ, సచివాలయ కన్వీనర్ రావాడ అమ్మనమ్మ, ఉప సర్పంచ్ గుల్లిపల్లి గంగునాయుడు, వేచలపు వెంకటరావు పాల్గొన్నారు.

జవాబు చెప్పు... బహుమతి పట్టు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎస్సై నాగకార్తీక్

రోలుగుంట: విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడానికి బీబీపట్నం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం అప్పారావు, ఉపాధ్యాయ సిబ్బంది వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జవాబు చెప్పు... బహుమతి పట్టు అనే కార్యక్రమంలో భాగంగా రోజూ జనరల్ నాలెడ్జ్, సోషల్, సైన్సు, గణితం, తదితర సబ్జెక్టులపై క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారు. వారిలో శారీరక, మానసిక వికాసానికి ఆటల పోటీలు సైతం నిర్వహించి దాతల సాయంతో విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నారు. శుక్రవారం విజేత విద్యార్థులు పి.మహాలక్ష్మి, సిహెచ్. రామకృష్ణ, తదితరులకు ఎస్సై బి.నాగకార్తీక్ తన సొంత నిధులతో బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఎస్సైకు ఈ సందర్భంగా హెచ్ఎం కృతజ్ఞతలు తెలిపారు.

ర్యాగింగ్‌తో భవిష్యత్తు నాశనం

నర్సీపట్నం: సహ విద్యార్థులతో కలిసిమెలిసి ఉంటూ ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని సీఐ రంగనాథం సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ వల్ల అనర్థాలు,సైబర్ నేరాలపై విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.అనకాపల్లి ఎస్పీ కేవీ మురళీ కృష్ణ ఆదేశాల మేరకు విద్యా సంస్థల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. దిశ యాప్ వినియోగంతో పాటు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సీతాలక్ష్మి,ఎస్ఐ ఎల్. సురేష్, అధ్యాపకులు డాక్టర్ వి. నివేదిత, బి. లక్ష్మి,ఎంవీ రామకృష్ణ,డాక్టర్ ఎస్. సత్యనారాయణ,ఎం. గోవిదంరావు,డాక్టర్ ఎల్. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాలమ్మకు ముక్కుపుడక బహూకరణ

మాడుగుల రూరల్: కె.జె.పురంలో దుర్గాలమ్మకు ముక్కుపుడకను దాత బహూకరించారు. గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కచ్చా అప్పారావు భార్య మహాలక్ష్మమ్మ ఆర్థిక సాయంతో దీన్ని తయారు చేసి ఆలయ కమిటీ చైర్మన్ పి. చిట్టినాయుడుకు శుక్రవారం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆదారి సన్యాసినాయుడు, పాలకుర్తి కిశోర్‌కుమార్, శేఖర్ పాల్గొన్నారు.